www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870
Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

జిల్లా వారిగా విలేకర్లు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ, అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,
సంప్రదించాల్సి నెంబర్
9550100197,9490111460

గురువారం 27-08- 2026
సంపుటి : 2 సంచిక : 120
ఆసిఫాబాద్ Asifabad
హైదరాబాద్ Hyderabad
ఎడిటర్ : జాధవ్ రోహిదాష్
Editor: JADAV ROHIDAS
పేజీలు : 04
వెల: రూ.2.00
Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com

# నేపాల్లో జల విలయం...

## ప్రధాని బాలేన్ షాతో మాట్లాడిన మోదీ

**: నేపాల్ను ముంచెత్తిన ఆకస్మిక వరదలు**
**:105 మంది భారతీయులు సహా 384 మంది పర్యాటకులు గల్లంతు**
**: సహాయక చర్యలు ముమ్మరం**
**: నేపాల్ ప్రధానితో ఫోన్ లో మాట్లాడిన మోదీ, సాయానికి సిద్ధమని ప్రకటన**



2వ పేజీలో...

పొరుగు దేశం నేపాల్ను భారీ వరదలు ముంచెత్తాయి. రసువా ప్రాంతంలోని భోటే కోశీ నదిలో బుధవారం ఆకస్మికంగా సంభవించిన వరదల కారణంగా పెను విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 100 మందికి పైగా భారతీయులతో సహా వందలాది మంది పర్యాటకులు గల్లంతయ్యారు. ఈ విపత్కర పరిస్థితుల్లో నేపాలకు అండగా నిలుస్తామని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. బుధవారం నేపాల్ ప్రధాని బాలేంద్ర షాతో ప్రధాని మోదీ ఫోన్లో మాట్లాడారు. వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. నేపాలు అవసరమైన అన్ని రకాల మానవతా సాయం అందించేందుకు భారత్

# కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

## కంటైనర్‌ను ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు.. ఆరుగురు స్పాట్ డెడ్

**ఆగివున్న లారీని ఢీకొన్న ట్రావెల్ బస్సు**
**ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికుల దుర్మరణం**
**మృతులంతా ఎపికి చెందిన వారిగా గుర్తింపు**
**ఘటనపై తీవ్ర దిగ్ర్భాంతి వ్యక్తం చేసిన సిఎం రేవంత్**
**తక్షణ సహాయక చర్యలకు ఆదేశం...**



2వ పేజీలో...

**సూర్యాపేట, ఆగస్టు 26:** హైదరాబాద్ విజయవాడ హైవేపై కోదాడ మండలం దుర్గాపురం స్టేజీ సమీపంలో ఘోర ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి ఏలూరుకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఐరన్ రాడ్ల లోడుతో వెళ్తున్న డీసీఎం వాహనాన్ని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో 20 మందికి తీవ్రంగా గాయపడ్డారు. అతివేగం, డ్రైవర్ నిద్రమత్తు వల్లే ప్రమాదం చోటుచేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. హైదరాబాద్– విజయవాడ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు.. ముందు వెళ్తున్న కంటైనర్ డీసీఎంను వాహనాన్ని వెనుక నుంచి వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సులోని ఆరుగురు ప్రయాణికులు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. కోదాడ మండలం

# ఉత్కంఠ రేపుతున్న కాంగ్రెస్ రాజకీయాలు

**భట్టితో కొండా మురళి, రాజగోపాల్ భేటీ**
**మామూలుగానే కలిశామని వ్యాఖ్యలు**
**సుష్మిత వ్యాఖ్యలతో సంబంధం లేదన్న కొండా మురళి**



**హైదరాబాద్,ఆగస్ట్ 26:** కాంగ్రెస్ రాజకీయాలు ఉత్కంఠ రేపుతున్నాయి. క్రమశిక్షణ కమిటీ నివేదికఅందిన తరవాత కొండామురళి రంగంలోకి దిగారు. నేరుగా ఆయన డిప్యూటి సిఎం భట్టిని కలిశారు. అయితే సుస్మిత చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో తాను ఎలాంటి చర్చ చేయలేదని కాంగ్రెస్ నేత కొండా మురళి స్పష్టం చేశారు.అయితే, సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని కొండా సురేఖ స్పష్టం చేశారు. తాము కాంగ్రెస్ను వీడేది లేదని మంత్రి కొండా సురేఖ భర్త, ఆ పార్టీ నేత కొండా మురళి అన్నారు. ప్రజాభవన్లో డిప్యూటీ

# తెలంగాణ సమ్మిట్ కోసం వార్ రూమ్...

**అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి**
**ప్రజాభవన్ లో మంత్రివర్గ ఉపసంఘం సమీక్ష**



**హైదరాబాద్హైదరాబాద్, ఆగస్ట్ 26:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026–ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణలో భాగంగా ప్రజాభవన్ లో తక్షణమే ప్రత్యేక వార్ రూమ్ను ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం అతిథులకు ఆహ్వాన పత్రాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. బుధవారం ప్రజాభవన్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. సీనియర్ అధికారి ఆధ్వర్యంలో ఈ వార్ రూమ్ పర్యవేక్షణ బాధ్యతలను సీఎస్ పటిష్టం చేయాలని సూచించారు.

# 22ఎను వెంటనే తొలగించాలి

**లేకుంటే సచివాలయం ముట్టడిస్తాం**
**భూకబ్జాల హైదరాబాద్ బ్రాండ్ కు చెబ్బ**
**రేవంత్ ప్రభుత్వం భూ అమ్మకాలతో బిజీ**
**బిఆర్ఎస్ నేత హరీస్ రావు విమర్శలు**


2వ పేజీలో...

హైదరాబాద్, ఆగస్ట్ 26:కేసీఆర్ పాలన ప్రజల కేంద్రంగా సాగితే.. రేవంత్ పాలన భూముల కేంద్రుగా నడుస్తోందని మాజీ మంత్రి హరీతూవు వ్యాఖ్యానించారు.

# నిజామాబాద్లో ఘనంగా...

# మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు

**కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలి**
**గంగా జమునా తహజీబ్ను కాపాడాలి. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్**



2వ పేజీలో...

**నిజామాబాద్, ఆగస్టు 26:** నిజామాబాద్ లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు జరిగాయి. కులమతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలని. గంగా జమునా తహజీబ్‌ను కాపాడాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ఉత్సవాల్లో భాగంగా ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన మిలాద్ ఉన్ నబీ ర్యాలీ ఉత్సాహభరితంగా కొనసాగింది. అనంతరం ఖిలా రోడ్డు, నెహ్రూ పార్క్ ఏర్పాటు చేసిన సభలో మహమ్మద్ అలీ షబ్బీర్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన షబ్బీర్ అలీ, మహేష్ కుమార్ గౌడ్లు మహమ్మద్ ప్రవక్త బోధించిన ప్రేమ, శాంతి, సోదరభావం, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. మతాల మధ్య ఐక్యతే తెలంగాణ బలం: సభలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ. మనిషిని మనిషిగా గౌరవించడం, ప్రేమించడం,

# కోదాడలో బస్సు ప్రమాదం..

**స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**
**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి**





హైదరాబాద్– విజయవాడ హైవేపై కంటైనర్ ను ఢీకొట్టిన బస్సుప్రమాదంలో ఐదుగురు మహిళలతో సహా ఆరుగురు మృతిహైదరాబాద్ నుంచి ఏలూరు వెళుతుండగా తెల్లవారుజామున ఘటనసూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట వద్ద ప్రైవేటు బస్సు ప్రమాదానికి గురైన ఘటనపై తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధా కరమని పేర్కొన్న ఆయన, ఈ మేరకు 'ఎక్స్' వేదికగా స్పందించారు. మృతుల కుటుంబాలకు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాలో బుధవారం తెల్లవారుజామున ఈ ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై నిలిపి ఉంచిన కంటైనర్ ట్రక్కును ఒక ప్రైవేటు బస్సు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాద సమయంలో బస్సు సుమారు 42 మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్లోని ఏలూరుకు వెళుతోంది. ఇనుప రాడ్ల లోడుతో ఉన్న కంటైనర్ను బస్సు వేగంగా ఢీకొట్టడంతో, ఆ రాడ్లు బస్సు ముందు భాగంలోకి చొచ్చుకువచ్చాయి. ఫలితంగా డ్రైవర్ క్యాబిన్తో పాటు ముందు వరుసలోని ప్రయాణికుల సీట్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. పలువురు ప్రయాణికులు బస్సులోనే ఇరుక్కుపోయి ప్రాణాలు కోల్పోవడం విషాదం నింపింది.

# కుల గణన చేపట్టకుంటే బీజేపీని బీసీ సామాజిక వర్గం క్షమించదు....

## బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి



**వనపర్తి 26:** బీసీ కులగణన చేపట్టకుండా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తే దేశవ్యాప్తంగా బీసీలను ఏకం చేసి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి హెచ్చరించారు. బిసి పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో బుధవారం రోజున మీడియా సమావేశం నిర్వహించిన కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు ధన్నోజు అరవింద్ చారి మాట్లాడుతూ కేంద్రం చేపడుతున్న జనగణన లలో బీసీల కుల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని ప్రతి కులానికి ప్రత్యేక కోడ్ ఏర్పాటు చేయాలని, డిమాండ్ చేశారు. మండల కమిషన్ సిఫార్సులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన 42% బీసీ రిజర్వేషన్ల బిల్లుకు పార్లమెంట్ ఆమోదం పొందేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. బీసీల జనాభా లెక్కలు తెలితే రిజర్వేషన్లు పెంచాల్సి వస్తుందని భయంతోనే కేంద్రం వెన్నుకడుగు వేస్తుంది అని ఆరోపించారు. బీసీ కులగణన చేపట్టకపోతే దేశవ్యాప్తంగా బీసీల ఉద్యమం తీవ్రతరం చేస్తామని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు శివ, హనుమంతు, సత్య, నారాయణ, శేఖర్, రమేష్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

# కలిసిన ముదిరాజ్ నాయకులు

### ముదిరాజ్ హక్కుల గురించి అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడాలని వినతి

**సిద్దిపేట ప్రతినిది ఆగష్టు 26:** ముదిరాజులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి ముదిరాజ్ హక్కుల సాధన సమితిముదిరాజులను బీసీ డి నుంచి బీసీ ఏ,లోకి మారుస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆ హామీని నేటికీ అమలు చేయలేదని ముదిరాజ్ హక్కుల సాధన సమితి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమం కోసం చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేశారని, అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేపపిల్లల పంపిణీ విషయంలో 10 శాతం కూడా పూర్తి స్థాయిలో అమలు చేయకుండా టెండర్ల ప్రక్రియను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. దీనివల్ల మత్స్యకారుల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని పేర్కొన్నారు.అదేవిధంగా గత ప్రభుత్వంలో మత్స్యకారులకు టూ వీలర్, త్రీ వీలర్, ఫోర్ వీలర్ వాహనాలు, చేపలు పట్టే పరికరాలు మరియు ఇతర సామాగ్రి అందించే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మత్స్యకారులు, ముదిరాజుల కోసం చెప్పుకోదగిన కొత్త సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని విమర్శించారు.ముదిరాజులకు బీసీ ఏ, రిజర్వేషన్ కల్పించడంతో పాటు మత్స్యకారుల సంక్షేమానికి సంబంధించిన పథకాలను పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న హామీలను కార్యాచరణ ప్రణాళికతో అమలు చేయాలని నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.ఈ అంశాలపై రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో



ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ ముదిరాజ్ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ముదిరాజుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని హరీష్ రావును కోరారు.ముదిరాజుల హక్కులు, మత్స్యకారుల సంక్షేమం కోసం తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ముదిరాజ్ హక్కుల సాధన సమితి నాయకులు తెలిపారు. ప్రభుత్వం స్పందించి హామీల అమలుకు స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు పడిగె ప్రశాంత్ ముదిరాజ్, నంగునూరు మండల అధ్యక్షులు గూళ్ళ మధు మరియు రాగుల సతీష్ , పిట్ల భాస్కర్, పిట్ల సంజీవ్, కుమార్, చందు, బాలరాజు, రఘు, శ్రీనివాస్, వంశీ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### ప్రతి గిరిజన తండాలో సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి శ్రీకారం

**వనపర్తి26:** గిరిజనుల సంక్షేమం, అభివృద్ధితో పాటు వారి సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి అన్నారు.వనపర్తి పట్టణంలోని పాత మార్కెట్ యార్డులో బుధవారం వనపర్తి జిల్లా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే శ్రీ తూడి మేఘారెడ్డి గారు పాల్గొని గిరిజన సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా గిరిజన యువతులు తీజ్ మొలకలతో ఎమ్మెల్యే గారిని సత్కరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ, తీజ్ పండుగ బంజారా సమాజానికి ఎంతో పవిత్రమైన, ప్రత్యేకమైన పండుగ అని అన్నారు. తీజ్ సందర్భంగా గిరిజన మహిళలు, యువతులు భక్తిశ్రద్ధలతో మొలకలను పెంచి, వాటిని పూజించి, కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకోవడం బంజారా సంస్కృతిలో గొప్ప సంప్రదాయమని తెలిపారు.తీజ్ పండుగ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, బంజారా సమాజం యొక్క సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యత, ఆత్మగౌరవానికి ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారుతరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రతి తండాలో సేవాలాల్ గుడి నిర్మాణానికి కృషిగిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో గిరిజన సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ప్రతి గిరిజన తండాలో సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతోందని తెలిపారు.సేవాలాల్ మహారాజ్ స్మృతివనం ఏర్పాటుకు రూ.200 కోట్లతో ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం గిరిజన సమాజం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు



నిదర్శనమని ఎమ్మెల్యే అన్నారు.గిరిజనుల ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపడుతుందని తెలిపారు.వనపర్తిలో సేవాలాల్ మహారాజ్ విగ్రహం వనపర్తి పట్టణంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గిరిజన సేవా సంఘం సభ్యులు ఎమ్మెల్యే మేఘారెడ్డి ని కోరారుదీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, గిరిజన సమాజం ఆకాంక్షను నెరవేర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గిరిజనుల అభివృద్ధి, విద్య, ఉపాధి, మౌలిక వసతులతో పాటు వారి సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు."గిరిజనుల అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక అభివృద్ధి మాత్రమే కాదు... వారి సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవం కాపాడుతూ అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే నిజమైన అభివృద్ధి'' అని మేఘారెడ్డి అన్నారు.వనపర్తి గడ్డపై బంజారా సంస్కృతికి ప్రతీకగా నిలిచే తీజ్ ఉత్సవాల్లో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, గిరిజన సోదరసోదరీమణులతో కలిసి వారి సంప్రదాయ పూజల్లో పాల్గొనడం తనకు లభించిన గౌరవంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘం నాయకులు, గిరిజన పెద్దలు, యువతులు, మహిళలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేపాల్లో జల విలయం...

### ప్రధాని బాలేన్ షాతో మాట్లాడిన మోదీ

మొదటిపేజీ తరువాయి...

సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. కష్టకాలంలో నేపాల్ సోదరసోదరీమణులకు భారత ప్రజలు తోడుగా ఉంటారు. సహాయక చర్యల కోసం మన బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి" అని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. నేపాల్ టూరిజం బోర్డు (ఎన్టీబీ) విడుదల చేసిన ప్రాథమిక నివేదిక ప్రకారం, ఈ వరదల్లో మొత్తం 384 మంది పర్యాటకులు గల్లంతయ్యారు. వీరిలో 105 మంది భారతీయులు, 93 మంది నేపాల్ పౌరులు, మిగిలిన వారు విదేశీయులు ఉన్నారు. గల్లంతైన విదేశీయులలో యూకే, ఆస్ట్రేలియా, అమెరికా, మలేషియా, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్ దేశాలకు చెందిన వారు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే, ఈ సంఖ్య ప్రాథమికమైనదేనని, ట్రావెల్ ఏజెన్సీలు, స్థానిక అధికారులతో కలిసి వివరాలను ధ్రువీకరిస్తున్నామని ఎన్టీబీ స్పష్టం చేసింది. గల్లంతైన వారు తొమ్మిది వేర్వేరు.ట్రావెల్ ఏజెన్సీల ద్వారా నేపాల్ పర్యటనకు వచ్చారని



ప్రాథమిక సమాచారం. కాక్మండు టైమ్స్ కథనం ప్రకారం, ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు ఏడుగురు మరణించినట్లు నిర్ధారణ అయింది. గల్లంతైన వారి ఆచూకీ కోసం అధికారులు, సహాయక బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. సమాచారం లేదా సహాయం కోసం పర్యాటకులు, వారి కుటుంబ సభ్యుల కోసం నేపాల్ టూరిజం బోర్డు పలు ఎమర్జెన్సీ నంబర్లను (1234, 1144, 9851289445) జారీ చేసింది. వరద ప్రభావిత ప్రాంతాల్లోని పర్యాటకులు ఆందోళన చెందవద్దని, అధికారిక ప్రకటనలను అనుసరించాలని సూచించింది.

# కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

మొదటిపేజీ తరువాయి...

దుర్గాపురం స్టేజీ సమీపంలో ఇవాళ తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ నుంచి ఏలూరుకు అర్ధరాత్రి దాటిన తర్వాత ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బయల్దేరింది. బస్సుకు ఇద్దరు డ్రైవర్లు ఉండగా.. సూర్యాపేటకు చేరుకోగా డ్రైవర్ ఛేంజ్ అయ్యారు. ఆ తర్వాత బస్సు బయల్దేరగా.. కోదాడ మండలం దుర్గాపురం స్టేజీ సమీపంలోకి చేరుకోగానే ముందు ఐరన్ రాడ్లతో వెళ్తున్న డీసీఎం వాహనాన్ని ఢీకొట్టింది. బస్సు రైట్ యాక్సిడెంట్ కాకా.. ఐరన్ రాడ్లు బస్సులోపలికి దూసుకెళ్లాయి. ప్రమాద తీవ్రతకు బస్సు ముందు భాగం నుజ్జునుజ్జయింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రయాణికులు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో ఇద్దరు డ్రైవర్లతో కలిపి మొత్తం 42 మంది ప్రయాణికులు ఉన్నారు.విషయం తెలుసుకున్న పోలీసులు, హైవే పెట్రోలింగ్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకొన్నారు. సహాయక చర్యలు చేట్టి తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రితో పాటు విషమంగా ఉన్నవారిని మెరుగైన చికిత్స కోసం సమీపంలోని ఇతర ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని డాక్టర్లు పోలీసులు తెలిపారు. రోడ్డు ప్రమాదంతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడగా.. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అతివేగం, డ్రైవర్ నిద్రమత్తు వల్లే ఈ ఘోర ప్రమాదం జరిగి ఉండవచ్చునని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కాగా, ప్రమాదానికి గల కారణాలు, మృతుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# 22ఏను వెంటనే తొలగించాలి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ను రేవంత్ ప్రభుత్వం దెబ్బతీసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేదని హరీశ్ రావు విమర్శించారు. ప్రభుత్వం మెడలు వంచి బాధితులకు న్యాయం చేసే బాధ్యత తమపై ఉందని తెలిపారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సెక్షన్ 22ఏను తొలగింపజేస్తామని స్పష్టం చేశారు. మా పోరాటం ప్రజల కోసం.. రాజకీయాల కోసం కాదు అని అన్నారు. భేషరతుగా సెక్షన్ 22ఏ జాబితాలోని భూములన్నీ తొలగించకుంటే సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు.. ఎక్కడ భూమి కనిపిస్తే అక్కడ అమ్మేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ భూములన్నీ అమ్ముకుంటూ.. భావి తరాలకు జాగా లేకుండా చేస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ప్రజల ఆస్తులనేమో 22-ఏ నిషేధిత జాబితాలోకి.. ప్రభుత్వ భూములనేమో రేవంత్ సోదరుల చేతుల్లోకి నెడుతున్నారని ఆక్షేపించారు. లక్షల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కొని పారిశ్రామికవేత్తలకు కమీషన్లకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఎప్పుడు హైడ్రా వస్తుందో... ఎప్పుడు. 22-ఏ కింద భూమి లాక్కుంటారోనని ప్రజలు భయపడుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి ఎకరాలను, హైదరాబాద్లోనే లక్షలాది ఆస్తులను రేవంత్ ప్రభుత్వం 22-ఏలో చేర్చిందని హరీశ్ రావు మండిపడ్డారు. ఈ ప్రభుత్వం చేసిన తప్పుకు ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పుతూ 30 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో 22-2 అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. బ్రోకర్లకు ఎవరూ ఒక్క రూపాయి ఇవ్వొద్దని.. ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యత బీఆర్ఎస్దేనని హరీశ్ రావు పేర్కొన్నారు. కూకట్పల్లిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో సెక్షన్ 22ఏ బాధితుల సమావేశం జరిగింది. కేపీహెచ్బీ ఎస్ఆర్ఎన్ఏ కమ్యూనిటీ హాలులో జరిగిన ఈ సమావేశంలో బాధితులతో హరీశ్రావు ముఖాముఖినిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏ ఉద్దేశంతో సెక్షన్ 22ఏ తీసుకొచ్చిందని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో ప్రజలు కేంద్రంగా పరిపాలన కొనసాగిందని తెలిపారు. అదే రేవంత్ పాలనలో భూములు కేంద్రంగా పరిపాలన కొనసాగుతోందని విమర్శించారు. ప్రజలకు ఏం కావాలో ఆలోచించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ తాగునీరు, 24 గంటల కరెంటు అందించారని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలని కేసీఆర్ తపన పడ్డారని చెప్పారు. కేసీఆర్ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచారని అన్నారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చారని తెలిపారు. దేశానికే తెలంగాణను అన్నపూర్ణగా మార్చారని పేర్కొన్నారు. ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్, హరియాణాలను తలదన్ని, దేశంలోనే అగ్రగామిగా నిలిపారని గుర్తుచేశారు. పైసా పైసా కూడబెట్టి ఇల్లు కట్టుకుంటే కాజేస్తారా అని హరీశ్రావు ప్రశ్నించారు. రాత్రికి రాత్రి భూములన్నీ నిషేధిత జాబితాలో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు గుండెమీద చెయ్యేసుకుని ప్రశాంతంగా నిద్రపోయే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు హైడ్రా వస్తదో.. ఎప్పుడు సెక్షన్ 22ఏ వస్తదో అని భయంలో బతుకుతున్నారని తెలిపారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్ లో అద్భుతమైన అభివృద్ధి జరిగిందని హరీశ్రావు కొనియాడారు. యావత్ దేశం హైదరాబాద్ వైపు చూసేలా కేసీఆర్ చేశారని అన్నారు. రేవంత్ రెడ్డి వచ్చాక హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మంటగలిసి పోయిందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డివి తుగ్లక్ నిర్ణయాలు అని విమర్శించారు. అవసరం పడి అమ్ముకుందామంటే ఎవరైనా కొనే పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. అమెరికాలో ఉన్న మనవాళ్లు ఇక్కడ ఇండ్లు కొనడం ఆపేశారని తెలిపారు. పైసలుంటే అమెరికాలోనే పెట్టుబడులు పెట్టుకుంటున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి ఎకరాలను సెక్షన్ 22ఏ జాబితాలో చేర్చారని హరీశ్రావు తెలిపారు. ఒక్క హైదరాబాద్లోనే లక్షలాది ఆస్తులను ఈ జాబితాలో పెట్టారనిపేర్కొన్నారు. కాలనీలకు కాలనీలు 22ఏ జాబితాలోకి వెళ్లాయని అన్నారు. 98 శాతం భూములను తీసేశామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అబద్దాలు చెబుతున్నాడని అన్నారు. సెక్షన్ 22 ఏ కారణంగా చాలామందికి లోన్లు రాలేదని తెలిపారు. ప్రభుత్వం తప్పు చేస్తే.. ప్రజలు ఎందుకు బాధపడాలని ప్రశ్నించారు. సెక్షన్ 22ఏ పెట్టింది మీరే.. తీసేయాల్సింది కూడా మీరే అని స్పష్టం చేశారు. ప్రజలు ఎందుకు దరఖాస్తులు పెట్టుకుని కార్యాలయాల చుట్టూ తిరగాలని నిలదీశారు. మీ తప్పునకు ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలని ప్రశ్నించారు. ప్రజలు ఎందుకు దరఖాస్తులు పట్టుకుని కార్యాలయాల చుట్టూ తిరగాలని ప్రశ్నించారు. మీరే చేసిన తప్పునకు ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలని అడిగారు. తప్పు చేసింది మీరు.. సరిదిద్దుకోవాల్సింది. కూడా మీరేనని పునరుద్ఘాటించారు. ప్రజల నుంచి 30 శాతం కమీషన్లు గుంజుతున్నారని హరీశ్ రావు విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి బ్రోకర్లు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మహబూబ్నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఏజెంట్లు కాలనీల్లో తిరుగుతున్నారని తెలిపారు. ప్రజలు ఒక్క రూపాయి కూడా బ్రోకర్లకు ఇవ్వద్దని సూచించారు. మీ ఆస్తులను కాపాడి మీకు అప్పగించే బాధ్యత మాది అని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి అసెంబ్లీ మొదలవుతుందని తెలిపారు. అసెంబ్లీలో సెక్షన్ 22ఏపై పోరాడతామని పేర్కొన్నారు. కబ్జాదారులే ధర్నాలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడని హరీశ్రావు తెలిపారు. రేవంత్ పాలనలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం మెడలు వంచి మీకు న్యాయం చేసే బాధ్యత మాపై ఉందని చెప్పారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సెక్షన్ 22ఏను తొలగింపజేస్తామని స్పష్టం చేశారు. మా పోరాటం ప్రజల కోసం.. రాజకీయాల కోసం కాదు అని అన్నారు. భేషరతుగా సెక్షన్ 22ఏ జాబితాలోని భూములన్నీ తొలగించకుంటే సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

# తెలంగాణ సమ్మిట్ కోసం వార్ రూమ్...

మొదటిపేజీ తరువాయి.

సమ్మిట్ కోసం ఏర్పాటు చేసిన వివిధ కమిటీలలో అవసరమైన నిపుణులను కీలక అధికారులను తీసుకోవలని ఆయన చెప్పారు. గతంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాల ప్రస్తుత పురోగతిపై సమగ్ర విశ్లేషణ చేసేందుకు ప్రత్యేకంగా కమిటీకి బాధ్యతలు అప్పగించాలన్నారు. డిసెంబర్ లో జరగనున్న సమ్మిట్ కోసం దేశీయంగా, అంతర్జాతీయంగా విస్తృతంగా రోడ్ షోలు నిర్వహించి పెట్టుబడి దారులను ఆకర్షించాలని చెప్పారు. ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ కోసం అతిథులకు ఆహ్వాన పత్రాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పంపించే పక్రియను వేగవంతం చేయాలన్నారు. సమ్మిట్ పనుల పురోగతిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రోజుకు కనీసం ఒక గంట కేటాయించి రోజువారీ సమీక్షలు నిర్వహించాలని, ప్రతి కమిటీకి కేటాయించిన బాధ్యతలను టైడ్లైన్ ప్రకారం పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

# ఉత్కంఠ రేపుతున్న కాంగ్రెస్ రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి...

సీఎం భట్టి విక్రమార్కతో మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి, కొండా మురళి సమావేశమయ్యారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న తాజా పరిణామాల నేపథ్యంలో కీలక నేతలు భేటీ కావడం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఇప్పుడే వీరంతా ఎందుకు భేటీ అయ్యారన్నది చర్చ జరుగుతోంది. అనంతరం కొండా మురళి మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖ అంశం, తాజా రాజకీయ పరిణామాలపై ఈ సమావేశంలో చర్చించలేదు. సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంకపై సంపూర్ణ విశ్వాసం ఉంది. మా కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు. నా బిడ్డ ఎం-లాన్-ఎ ప్రకారం వ్యాఖ్యలు చేసింది. ఎం-లాన్-బి ఏమిటో నాకు తెలియదు. మంత్రి సురేఖ మంగళవారం వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. నేడు కూడా మరో కార్యక్రమానికి హాజరయ్యారు. క్రమశిక్షణ కమిటీ నిర్ణయం వెలువడే వరకు ఏమీ మాట్లాడను' అని కొండా మురళి వ్యాఖ్యానించారు. సుస్మితకు స్వతంత్రంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని తెలిపారు. ఆమె వ్యాఖ్యలపై ప్రశ్నించే హక్కు తమకు లేదన్నారు. సుస్మిత తనకు నచ్చినట్లు తాను ఉంటుందని, ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయని కొండా మురళి పేర్కొన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతమని అన్నారు. 'మా బిడ్డ చేసిన వ్యాఖ్యలతో మాకేం సంబంధం?' అని వ్యాఖ్యానించారు. కమిటీకి చెప్పాల్సిన విషయాలన్నీ ఇప్పటికే వివరించామని తెలిపారు. తాను కాంగ్రెస్లోనే కొనసాగుతానని కొండా మురళి స్పష్టం చేశారు. ఉత్తమ్ కూడా ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా వెళ్లిపోయారు. తాను సిఎంకు, పార్టీకి వ్యతిరేకంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే వరంగల్ జిల్లా పరకాలలో కొండా సురేఖ జన్మదిన వేడుకల్లో సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్లో చర్చకు దారితీశాయి. సీఎం రేవంత్రెడ్డి హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆమె విమర్శించారు. రేవూరి ప్రకాశ్రెడ్డికి పరకాల టికెట్ ఎలా ప్రకటిస్తారని ప్రశ్నిస్తూ.. తనకు టికెట్ ఇవ్వకపోతే స్వతంత్రంగా పోటీ చేస్తానని ప్రకటించారు. సుస్మిత వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమెపై చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలిపింది.

# నిజామాబాద్లో ఘనంగా... మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు

కష్టాల్లో ఒకరికొకరు అండగా నిలవడమే నిజమైన మానవత్వం అని అన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో మనుషుల మధ్య విభేదాలు సృష్టించుకోవద్దని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ సమాజం ఎప్పటి నుంచో కులమతాలకు అతీతంగా కలిసి జీవించే గొప్ప సంస్కృతిని కలిగి ఉందని, ఈ సామరస్యాన్ని భవిష్యత్ తరాలకు కూడా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణాలో ప్రతి పౌరుడు ప్రశాంతంగా, గౌరవంగా జీవించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఖిలా రోడ్డు నుంచి ప్రారంభమైన ర్యాలీలో వేలాది గా, ముస్లిం సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, సుడచైర్మన్ కేశ వెను, శేఖర్ గౌడ్, నరాల రత్నాకర్, జావిద్ అక్రమ్, కూర్టూన్, హారున్, కార్పొరేటర్లు సజ్జాద్ రహీల్, నయీమ్ షారాన్, అబ్దుల్ కరీం, అబుద్ బిన్ హందన్, అన్వార్, మొహమ్మద్ అహ్మద్, కో ఆప్షన్ మెంబెర్ మహేందర్ సింగ్, యువ జన కాంగ్రెస్ అధ్యక్షులు మొయిన్, మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు

జననినాదం
గురువారం 27 ఆగష్టు 2026

# ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలి

**గిరిజనుల గొంతుకగా జర్నలిస్టులు నిలవాలి**
**ఐటీడీఏ ఏపీవో జాదవ్ వసంత్‌రావు**
**ట్రైబల్ జర్నలిస్ట అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం**




**జననినాదం,ఉట్నూర్ 26:** ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య జర్నలిస్టులు వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాలని ఐటీడీఏ ఏపీవో జాదవ్ వసంత్‌రావు అన్నారు. మండలంలోని లింగోజితండా ఎక్స్‌రోడ్డు గ్రామంలో బుధవారం ట్రైబల్ జర్నలిస్ట అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథ్, సర్పంచి మాయ జాదవ్, ఉ



పసర్పంచ్ హరి నాయక్ జాదవ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ట్రైబల్ ప్రాంతాల్లో జర్నలిస్టులు సంఘటితంగా పనిచేయడం అభినందనీయమన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే సమాచారాన్ని అందిస్తూ సమాజ అభివృద్ధికి జర్నలిస్టులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు లాకావత్ రమేష్, కార్యదర్శి మడావి మాణిక్‌రావు, చవాన్ రామేశ్వర్, కోశాధికారి జాదవ్ వసంత్‌రావు, ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్రం రాము, ఉట్నూర్ డివిజన్ అధ్యక్షుడు రాథోడ్ అజయ్, ప్రచార కార్యదర్శి సిడం కైలాష్, రాథోడ్ నాందేవ్, జాయింట్ సెక్రటరీ జాదవ్ రవికిరణ్, భీమ్‌రావు, రవీందర్, మనోజ్, పీత నాయక్, దత్త తదితరులు పాల్గొన్నారు.

# అనుమతుల గజిబిజిలో రహదారి..!

**నాలుగు గ్రామాల ప్రజలకు తప్పని తిప్పలు..**
**అత్యవసర వేళల్లో తప్పని ప్రమాదం**

**జననినాదం,సిర్పూర్(యు),లింగాపూర్ఆగష్టు 26:** అభివృద్ధికి రహదారే ప్రధాన ఆధారం. కానీ చోర్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దేవుగూడ, లెండిగూడ, పునాగూడ, రెంగారిట్ గ్రామాలకు మాత్రం అదే రహదారి శాపంగా మారింది. చోర్‌పల్లి వరకు ఉన్న మార్గం వర్షాలతో పూర్తిగా దెబ్బతిని రాకపోకలు కష్టతరంగా మారుతున్నాయి. కనీసం తాత్కాలికంగా మొరం మట్టి పోసి రహదారిని మెరుగుపర్చే అవకాశం కూడా లేకపోవడంతో ప్రజల కష్టాలు మరింత పెరిగాయి.

**అత్యవసర సేవలకూ అడ్డంకే...**

రోడ్డు అధ్వానంగా ఉండటంతో అంబులెన్స్ వంటి అత్యవసర వాహనాలు గ్రామాలకు చేరుకోవడం కష్టంగా మారుతోంది. అనారోగ్యంతో ఉన్నవారు, గర్భిణీలు, వృద్ధులు, చిన్నారులను ఆసుపత్రులకు తరలించాల్సి వచ్చినప్పుడు కుటుంబ సభ్యులు తీవ్ర



ఆందోళనకు గురవుతున్నారు. నిత్యావసర సరుకులు తెచ్చుకోవడానికి కూడా ఇబ్బందులు తప్పడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు.

**ఫారెస్ట్ అనుమతులే అడ్డంకి...**

రహదారి మరమ్మతులకు మొరం మట్టి తరలించి పనులు చేపట్టాలంటే అటవీశాఖ అనుమతులు అవసరం కావడంతో సమస్య



పరిష్కారానికి అడుగు ముందుకు పడటం లేదు. శాఖల మధ్య సమన్వయం లేక ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోందని గ్రామస్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని అనుమతుల సమస్యను పరిష్కరించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంతో పాటు శాశ్వత రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఫేజ్--2పై అప్రమత్తంగా ఉండాలి

**అర్హులైన ఓటు హక్కును కాపాడేందుకు కృషి చేయాలి: ఆత్రం సుగుణక్క**

**జననినాదం,చింతలమానేపల్లి/ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగష్టు 26:** ఎస్ఐఆర్ ఫేజ్--2 ప్రక్రియలో అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోకుండా కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఏలు అప్రమత్తంగా వ్యవహరించాలని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సూచించారు. బుధవారం చింతలమానేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్సీ దండే విఠల్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కమిటీ ఎన్నికల ప్రక్రియపై చర్చించారు. మండల కమిటీలో వివిధ పదవులకు పోటీ చేయాలనుకునే నాయకుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఎస్ఐఆర్ ఫేజ్--2పై పార్టీ శ్రేణులతో మాట్లాడారు. అనమాలీస్ జాబితాపై దృష్టిజిల్లాలో పెద్ద సంఖ్యలో ఓట్లు అనమాలీస్ జాబితాలో ఉన్నాయని, అందులో అర్హులైన ఓటర్ల పేర్లు కూడా ఉండే అవకాశం ఉందని సుగుణక్క పేర్కొన్నారు. అర్హులైన ఓటర్లు ఎలాంటి కారణంతోనూ ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, బీఎల్ఏలపై ఉందన్నారు. నోటీసుల కోసం ఎదురుచూడకుండా అర్హతకు సంబంధించిన



ఆధారాలతో ఫారం--7 సమర్పించి అర్హులైన ప్రతి ఓటు హక్కును పరిరక్షించేందుకు కృషి చేయాలని సూచించారు. బూత్ స్థాయి నుంచి ఓటర్ల జాబితాను నిరంతరం పరిశీలిస్తూ, అనమాలీస్ జాబితాలో ఉన్న అర్హులైన ఓటర్లను గుర్తించాలని చెప్పారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి పార్టీ శ్రేణులకు అవసరమైన మార్గదర్శకాలు అందించాలని బీఎల్ఏలకు దిశానిర్దేశం చేశారు. పార్టీని బలోపేతం చేయాలి. పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా మండల కమిటీ ఎన్నికలను సమన్వయంతో నిర్వహించాలని సుగుణక్క సూచించారు. గ్రామ, బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మండల అధ్యక్షుడు దుబ్బుల నన్నయ, ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సిడం గణపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్ధల దేవయ్య, మాజీ జడ్పీటీసీ దుబ్బుల వెంకన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి మహేశ్, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# టీయూ లో ఘనంగా తీజ్ నిమజ్జనం వేడుకలు!





**జననినాదం,డిచ్‌పల్లి 26:** తెలంగాణ విశ్వవిద్యాలయం,తెలంగాణ విశ్వవిద్యాలయంలో తీజ్ నిమజ్జనం వేడుకలు ఘనంగా జరిగినాయి . అదే సందర్భంలో తీజ్ పండుగ ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు సందర్భంగా నవధాన్యాలు, గోధుమలకు నీళ్లు పోయడం జరిగింది. అలాగే బంజారా ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ మరియు భవాని మాత భోగ్ భండార్ నిర్వహించడం జరిగింది. అదే విధంగా బంజారా సాంప్రదాయాలు సంస్కృతిని తెలియజేస్తూ నృత్యాలు మరియు ప్రసంగాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో బంజారా ప్రొఫెసర్లు మరియు టీచింగ్ స్టాఫ్స్, నాన్ టీచింగ్ స్టాఫ్స్ మరియు విద్యార్థిని విద్యార్థులు, టీయూ ప్రొఫెసర్లు, ఎంప్లాయిస్ తదితరులు పాల్గొన్నారు.





# గుట్ట ఎక్కని రేషన్ లారీ

**ట్రాక్టర్‌తో బియ్యం తరలింపు**

**జననినాదం,తిర్యాణి 26:** రోడ్డు సౌకర్యం లేక మంగి గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలకు రేషన్ బియ్యం సరఫరా చేయడం కష్టంగా మారింది. బియ్యం లోడుతో వచ్చిన లారీ గుట్ట ఎక్కకపోవడంతో పంచాయతీ సిబ్బంది ట్రాక్టర్ సాయంతో బియ్యం బస్తాలను గ్రామాలకు తరలించి పంపిణీ చేస్తున్నారు. సరైన రోడ్డు లేకపోవడంతో ప్రతి ఏటా రేషన్ బియ్యం సరఫరా సమయంలో ఇదే సమస్య ఎదురవుతోందని స్థానికులు వాపోతున్నారు. వర్షాకాలంలో రహదారి పరిస్థితి మరింత అధ్వానంగా



మారుతుండటంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి శాశ్వత రహదారి నిర్మించి ఇబ్బందులు తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఓటర్ల వెరిఫికేషన్‌కు 100 మందికి నోటీసులు

**జననినాదం,తిర్యాణి 26:** మండలంలోని మంగి గ్రామపంచాయతీ పరిధి పటేల్‌గూడలో ఓటర్ల వెరిఫికేషన్‌కు సంబంధించి దాదాపు 100 మంది ఓటర్లకు ఎంఆర్ఓ కార్యాలయం నుంచి నోటీసులు జారీ చేసినట్లు సర్పంచ్ రాయి సీడం వినోద్ తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు గ్రామపంచాయతీ



కార్యాలయంలో నిర్వహించే వెరిఫికేషన్‌కు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. ఓటర్ల జాబితాలోని వివరాలను పరిశీలించి, అవసరమైన సవరణలు చేసుకునేందుకు ఈ ప్రక్రియ చేపడుతున్నమని, నోటీసులు అందుకున్న వారు నిర్ణీత సమయంలో వెరిఫికేషన్‌కు హాజరై తమ వివరాలను ధ్రువీకరించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్, బీఎల్ఓ అర్క చిన్నూ తదితరులు పాల్గొన్నారు.

# తుడుం దెబ్బ నూతన కార్యవర్గం ఎన్నిక

**జననినాదం,తిర్యాణి 26:** తిర్యాణి మండల తుడుం దెబ్బ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు కోవా విజయ్ తెలిపారు. మండల కమిటీతో పాటు విద్యార్థి సంఘం కార్యవర్గాన్ని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా వల్కా శ్రీధర్, విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడిగా రాసిడాం జంగు, ప్రధాన కార్యదర్శిగా మర్సుకోల సుమంత్‌లతో పాటు మండల కమిటీ కార్యవర్గ సభ్యులు, విద్యార్థి సంఘ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం గిరిజన సమస్యలపై పోరాడుతుందని, విద్యార్థుల సమస్యల



పరిష్కారానికి కృషి చేస్తుందని జిల్లా అధ్యక్షుడు కోవా విజయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు వెడ్మ భగవంతు రావు, ఆదివాసి సంఘాల నాయకులు మడావి గుణవంత్ రావు, మాజీ అధ్యక్షులు భాస్కర్ తోటి సంఘం అధ్యక్షులు సంతోష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాను పరిశీలించాలి

**తహసీల్దార్ శ్రీనివాస్**

**జననినాదం,తిర్యాణి 26:** ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణలో భాగంగా ఈ నెల 27న మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో గ్రామ, వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ఆయా సభల్లో బూత్ స్థాయి అధికారులు ప్రాథమిక ఓటర్ల జాబితాను బహిరంగంగా చదివి వినిపిస్తారని, ప్రజలు సభలకు హాజరై జాబితాలో తమ పేరు, వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. అర్హత ఉండి జాబితాలో పేరు లేని వారు, 2026 అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండే యువతీ యువకులు ఫారం-6 ద్వారా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవచ్చన్నారు. పేరు, చిరునామా, ఇతర వివరాల్లో తప్పులుంటే ఫారం-8 ద్వారా సవరణలు చేసుకోవచ్చని తెలిపారు. అర్హత లేని వ్యక్తుల



పేర్లు, డూప్లికేట్ ఓట్లు ఉంటే ఫారం-7 ద్వారా అభ్యంతరాలు నమోదు చేయవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఓటర్ల జాబితాను సరిచూసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా.. ఇద్దరి అరెస్ట్

**జననినాదం,తిర్యాణి 25:** పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని తిర్యాణి పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ దాదాపు రూ.60 వేలు ఉంటుందని పోలీసులు తెలిపారు. బియ్యం తరలింపునకు ఉపయోగించిన వాహనాన్ని సీజ్ చేసి, ఇద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. పోలీసుల వివరాల ప్రకారం ఉన్నతాధికారుల ఆదేశాలతో మంగళవారం పెట్రోలింగ్ చేస్తుండగా గంబీరావుపేటలోని రైతువేదిక సమీపంలో అనుమానాస్పదంగా బియ్యం తరలిస్తున్న లోకండే భిక్షపతి, ఝాడే అక్షయ్ ను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో గంబీరావుపేటకు చెందిన ఢీకొండ రాజమౌళి అలియాస్ బక్కయ్య వద్ద నుంచి సుమారు 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసినట్లు వెల్లడైంది. దాన్ని కాగజ్‌నగర్‌కు తరలించి అధిక ధరకు విక్రయించేందుకు తీసుకెళ్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులు గతంలోనూ



పలు నేరాలకు పాల్పడినట్లు, వివిధ పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదైనట్లు తిర్యాణి ఎస్ ఐ సుబ్బారావు తెలిపారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, రవాణా చేయడం నేరమని, ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహారీ గోడ ధ్వంసం చేసి సిబ్బందిపై బెదిరింపులు



**రుద్రవరం.26:** రుద్రవరం మండలం ఆలమూరు గ్రామమునకు చెందిన మాతం(మఠం) అశోక్ కుమార్ అను వ్యక్తి ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు పొరుగున నివాసం ఉంటున్నాడు. అతని ఇంటికి రాకపోకల విషయంలో ఇబ్బందిగా ఉందని, తన ఇంటికి వెళ్ళడానికి సరైన దారి లేదని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు నైరుతి దిక్కున ఉన్న ప్రహరి గోడను ధ్వంసం చేసి, స్వయంగా దారి ఏర్పాటు చేసుకున్నాడు. విషయం తెలిసిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు మరియు ఆరోగ్య సిబ్బంది అంతా కలిసి అతనిని పిలిపించి "నీవు దౌర్జన్యంగా ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడం మరియు అక్రమంగా ఆరోగ్య కేంద్రం నుంచి నీ సొంత అవసరాల నిమిత్తం దారి ఏర్పాటు చేసుకోవడం చట్టరీత్యా నేరమవుతుందని హెచ్చరించి, ధ్వంసం చేసిన ప్రహరీ గోడను పునర్ నిర్మించి ఇవ్వమని" అడిగారు. అతను మొదట్లో ఆరోగ్య కేంద్రం సిబ్బందితో సానుకూలంగా సామరస్యంగా మాట్లాడి పడగొట్టిన గోడను పునర్నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చాడు. అందువల్ల ఇంతవరకు ఆరోగ్య సిబ్బంది అతనితో మర్యాదపూర్వకంగానే ఉంటున్నారు. కానీ అతను ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ పడగొట్టి నెలరోజులపైగా అవుతున్న ఆ గోడను తిరిగి పునర్నిర్మించి ఇవ్వక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడు పైగా ఆరోగ్య కేంద్రం గురించి మరియు ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది గురించి దుష్ప్రచారం చేస్తున్నాడు.మరియు పదేపదే ఆరోగ్య కేంద్రానికి వచ్చిసిబ్బంది విధులకు ,ఆటంకం కలిగిస్తున్నాడు.అంతే కాకుండానేను శారీరక వికలాంగుడిని,నన్ను మీరు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తిరిగి మీ మీద కేసులు పెడతానని బెదిరిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు రుద్రవరం మండల ఎం. అర్. ఓ మరియు రుద్రవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ దృష్టికి ఈ విషయం తీసుకొని వెళ్తే వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి పడగొట్టబడిన ప్రహరీ గోడను చూసి తమ వద్ద ఉన్న రికార్డులను పరిశీలించిన తర్వాత అతని మీద తగు చర్యలు తీసుకుంటామని ఆరోగ్య సిబ్బందికి హామీ ఇచ్చి వెళ్లారు.

# జగ్గంపేట గడ్డపై ప్రజా నాయకుడు

**– పాఠం శెట్టి సూర్యచంద్ర జగ్గంపేట మండలం.**

**జగ్గంపేట 26:** నియోజకవర్గం లో ఇండిపెండెంట్ అభ్యర్థి పాఠంశెట్టి సూర్యచంద్ర అధికార పార్టీ అరాచకాలను, అవినీతిని ఎదిరించి నిలబడుతూ, నిత్యం ప్రజల పక్షాన నిలిచే నిజమైన ప్రజా నాయకుడిగా ఇండిపెండెంట్ అభ్యర్థి పాఠం శెట్టి సూర్యచంద్రనియోజకవర్గంలో ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారు.అధికారంలో ఉన్నవారు ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన వేళ, సూర్యచంద్ర మాత్రం గ్రామ గ్రామం తిరుగుతూ ప్రజల కష్టసుఖాలను స్వయంగా తెలుసుకుంటున్నారు. రోడ్లు, తాగునీరు, రైతు సమస్యలు, యువత ఉపాధి వంటి ప్రతి అంశంపైనా అధికార పార్టీని నిలదీస్తూ, ప్రశ్నిస్తూ ప్రజల గొంతుకగా మారారు.అక్రమ మట్టి తరలింపుపై పోరాటం గతంలో టీడీపీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అనుచరులు అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని ఆరోపిస్తూ, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కి సూర్యచంద్ర నేరుగా ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రకృతి సంపదను కాపాడటం కోసం ఆయన చేసిన ఈ పోరాటానికి ప్రజల నుండి విశేష మద్దతు లభిస్తోంది.రైతుల పక్షాన అండగా రైతుల కష్టాలను చూసి చలించిపోయే సూర్యచంద్ర వారి పక్షాన నిత్యం పోరాడుతున్నారు. రైతులకు అండగా నిలబడి, వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు.యువతకు ఆదర్శంగా ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న యువతకు మార్గదర్శనం చేస్తూ, వారిలో భరోసా నింపుతున్నారు. కులం, మతం, పార్టీకి అతీతంగా అందరినీ కలుపుకుపోయే ఆయన మనస్తత్వమే ఆయన్ను నిజమైన ప్రజా నాయకుడిగా నిలబెట్టింది.నిస్వార్థంగా ప్రజల కోసం పోరాడే తత్వం ఆయన సొంతం. ఆపద అంటే ఆదుకునే అండగా, కష్టం అంటే భుజం తట్టే ఆత్మీయుడిగా జగ్గంపేట ప్రజలు ఆయన్ను "ప్రజా మనిషి గా పిలుచుకుంటున్నారు. "పదవి కోసం కాదు, ప్రజల కోసం" అనే నినాదంతో పోరాడుతున్న సూర్యచంద్ర జగ్గంపేటకు నిజమైన భవిష్యత్తు అని ప్రజలు బలంగా నమ్ముతున్నారు.

# స్థానిక సమరానికి వైకాపా సన్నద్ధం



**రాయచోటి, ఆగస్టు 26:** స్థానిక ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైకాపా సన్నద్ధంగా ఉందని ప్రజల అండతో వైకాపా అత్యధిక స్థానాలు గెలుచుకుంటుందని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి చెప్పారు బుధవారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో శ్రీకాంత్ రెడ్డి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికలకు వైకాపా శ్రేణులు ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని గెలుపే ధ్యేయంగా పనిచేయాలని వైకాపా కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు ప్రజాభిమానంతో సర్పంచ్ ఎంపీటీసీ మునిసిపాలిటీ కార్పొరేషన్లలో అత్యధిక అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలో నివసిస్తున్న డా. మోహన్ రెడ్డి మామ, డా. శిల్ప తండ్రి డా. రవీంద్రనాథ రెడ్డి( సంవత్సరీకం ) వర్ధంతి కార్యక్రమాన్ని కదిరిలోని శిల్ప నర్సింగ్ హోమ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పాల్గొని డా. రవీంద్రనాథ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ డా. రవీంద్రనాథ రెడ్డి పేద, సామాన్య ప్రజలకు అంకితభావంతో వైద్యసేవలు అందించారని కొనియాడారు. వైద్యరంగంలో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, ప్రజలకు చేసిన సేవల ద్వారా ఆయన ఎప్పటికీ స్మరణీయంగా నిలిచిపోతారని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, టీటీడీ మాజీ జేఈఓ ధర్మారెడ్డి, వైద్యులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.రాయచోటి పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో రవితేజ హాస్పిటల్ ఎదురుగా డా. అబూబకర్ సిద్దిక్, డా. రుబీనా దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కె.వి. హాస్పిటల్ సర్జికల్ అండ్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.రాయచోటి పట్టణంలో అధునాతన సౌకర్యాలు, వివిధ వైద్య విభాగాలతో కూడిన ఆసుపత్రులు అందుబాటులోకి రావడం హర్షణీయమని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో నాణ్యమైన వైద్యసేవలను అందుబాటు ధరల్లో అందించేందుకు కృషి చేయాలని కోరారు.ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తూ కె.వి. హాస్పిటల్ మరింత అభివృద్ధి చెందాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.వీరబల్లిమండలంలోని ఓదివీడు గ్రామం కస్బాలో నూతనంగా నిర్మించిన షాదీఖానాను వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. మాజీ సర్పంచ్ మహబూబ్ బాష ఆహ్వానం మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొని షాదీఖానాను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన షాదీఖానా వివాహాలు, ఇతర శుభకార్యాల నిర్వహణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈకార్యక్రమంలో వీరబల్లి ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్,మండల నాయకులు గాలివీటి వీరనాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ అన్సర్ బాష, పెద్దివీడు మాజీ సర్పంచ్ తాటిగుట్ల నాగిరెడ్డి, అన్నమయ్య జిల్లా సోషల్ మీడియా ప్రెసిడెంట్ నరేష్ స్వామి, వీరబల్లి మండల యూత్ ప్రెసిడెంట్ షాహీర్ బాష, వైఎస్ఆర్ సీపీ నాయకులు మహబూబ్ బాష గాలివీటి ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# జగ్గంపేట గడ్డపై ప్రజా నాయకుడు

**– పాఠం శెట్టి సూర్యచంద్ర జగ్గంపేట మండలం.**

**జగ్గంపేట26:** నియోజకవర్గం లో ఇండిపెండెంట్ అభ్యర్థి పాఠంశెట్టి సూర్యచంద్ర అధికార పార్టీ అరాచకాలను, అవినీతిని ఎదిరించి నిలబడుతూ, నిత్యం ప్రజల పక్షాన నిలిచే నిజమైన ప్రజా నాయకుడిగా ఇండిపెండెంట్ అభ్యర్థి పాఠం శెట్టి సూర్యచంద్రనియోజకవర్గంలో ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారు.అధికారంలో ఉన్నవారు ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన వేళ, సూర్యచంద్ర మాత్రం గ్రామ గ్రామం తిరుగుతూ ప్రజల కష్టసుఖాలను స్వయంగా తెలుసుకుంటున్నారు. రోడ్లు, తాగునీరు, రైతు సమస్యలు, యువత ఉపాధి వంటి ప్రతి అంశంపైనా అధికార పార్టీని నిలదీస్తూ, ప్రశ్నిస్తూ ప్రజల గొంతుకగా మారారు.అక్రమ మట్టి తరలింపుపై పోరాటం గతంలో టీడీపీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అనుచరులు అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని ఆరోపిస్తూ, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కి సూర్యచంద్ర నేరుగా ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రకృతి సంపదను కాపాడటం కోసం ఆయన చేసిన ఈ పోరాటానికి ప్రజల నుండి విశేష మద్దతు లభిస్తోంది.రైతుల పక్షాన అండగా రైతుల కష్టాలను చూసి చలించిపోయే సూర్యచంద్ర వారి పక్షాన నిత్యం పోరాడుతున్నారు. రైతులకు అండగా నిలబడి, వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళు న్నారు.యువతకు ఆదర్శంగా ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న యువతకు మార్గదర్శనం చేస్తూ, వారిలో భరోసా నింపుతున్నారు. కులం, మతం, పార్టీకి అతీతంగా అందరినీ కలుపుకుపోయే ఆయన మనస్తత్వమే ఆయన్ను నిజమైన ప్రజా నాయకుడిగా నిలబెట్టింది.నిస్వార్థంగా ప్రజల కోసం పోరాడే తత్వం ఆయన సొంతం. ఆపద అంటే ఆదుకునే అండగా, కష్టం అంటే భుజం తట్టే ఆత్మీయుడిగా జగ్గంపేట ప్రజలు ఆయన్ను "ప్రజా మనిషి గా పిలుచుకుంటున్నారు. "పదవి కోసం కాదు, ప్రజల కోసం" అనే నినాదంతో పోరాడుతున్న సూర్యచంద్ర జగ్గంపేటకు నిజమైన భవిష్యత్తు అని ప్రజలు బలంగా నమ్ముతున్నారు.


# ప్రజలకు ఇబ్బందులేని ప్రయాణం అందించాలి





**వనపర్తి 26:** వనపర్తిలో రాపిడో సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిప్రజలకు సౌకర్యవంతమైన, సురక్షితమైన, ఇబ్బందులేని ప్రయాణ సదుపాయాలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి పట్టణంలో నూతనంగా రాపిడో సేవలను బుధవారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ప్రస్తుతం సుమారు 180 మంది రైడర్లతో రాపిడో సేవలను ప్రారంభించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారువనపర్తి పట్టణంలో ప్రతిరోజూ దాదాపు 40 నుంచి 45 వేల మంది ప్రజలు వివిధ అవసరాల కోసం ప్రయాణిస్తుంటారని, వారికి తక్కువ సమయంలో, సౌకర్యవంతంగా తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఈ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.వనపర్తి పట్టణం రోజురోజుకూ విస్తరిస్తూ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా రవాణా సౌకర్యాలు కూడా మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.రానున్న రోజుల్లో రాపిడో సేవలను మరింత అభివృద్ధి చేసి, పట్టణంతో పాటు అవసరమైన ప్రాంతాలకు విస్తరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు.అదేవిధంగా రాపిడో సేవలు నిర్వహించే సమయంలో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అన్ని అనుమతులు మరియు అవసరమైన పత్రాలు కలిగి ఉండేలా చూసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సేవల నాణ్యత విషయంలో రాజీ పడకుండా ప్రజలకు విశ్వసనీయమైన రవాణా సదుపాయాన్ని అందించాలని అన్నారు.రాపిడో సేవల ప్రారంభంతో పట్టణ ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు లభించడం కూడా సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.యువత తమ నైపుణ్యాన్ని ఉపయోగించుకొని స్వయం ఉపాధి పొందుతూ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి అనుగుణంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ప్రతి కార్యక్రమానికి తన సహకారం ఉంటుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు తెలిపారు.ప్రజలకు అవసరమైన రవాణా, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు మరింత పెరిగేలా భవిష్యత్తులో కూడా కృషి చేస్తామని ఆయన అన్నారు.వనపర్తి పట్టణ అధ్యక్షులు కదిరె రాములు, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, గాజుల రమేష్, వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కౌన్సిలర్లు క్రాంతి, పరుశురాం, బి కృష్ణ , ఏర్పుల రవి, పాల రవి, రఘు , మైనార్టీ నాయకులు రహీం, వాక్ఫోర్డ్ సభ్యులు, రఫిక్ సలీం, ఖీం సభ్యులు జహంగీర్, సమీర్, మైనార్టీ నాయకులు వసీం ఇర్ఫాన్ జమీల్ ఆయుబ్ ఖాన్ కైసర్ తదితరులు పాల్గొన్నారు.

# సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతం-కొండా మురళి



**హైదరాబాద్26:** కొండ సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతం. ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయని కాంగ్రెస్ నేత –కొండా మురళి అన్నారు. బుధవారం అయన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో భేటీ అయ్యారు. తరువాత మాట్లాడుతూ సుస్మితను ప్రశ్నించే హక్కు మాకు లేదు. కమిటీకి మేం చెప్పాల్సింది చెప్పాం. నేను కాంగ్రెస్లోనే కొనసాగుతానని అన్నారు.ఓ బిల్లు విషయంలో భట్టిని కలిశా. గాంధీ కుటుంబంపై మాకు సంపూర్ణ విశ్వాసం ఉంది. బీఆర్ఎస్ నుంచి కవిత బయటకు రాలేదా. నా బిడ్డకు స్వతంత్రంగా మాట్లాడే హక్కుందని అయన అన్నారు.

# 33వ వార్డులో డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి




**బద్వేలు 26:** బద్వేల్ నియోజకవర్గం, బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డు గాండ్ల వీధిలో నిర్వహించిన డోర్ టు డోర్ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి స్థానిక కూటమి నాయకులతో కలిసి బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు,స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు మిలాదు న్నబి ఘనంగా వేడుకలు

## ముస్లిం సోదరులకు అల్లాహ మార్గం లో నడవాలి

## సోదరులు కు అల్లాహు దారి చూపాలి



**కౌతాళం 26:** ముస్లిం సోదరులు ప్రవక్త సొల్లెల్లాహు అలైహి వసల్లం మొహమ్మద్ రసూలిల్లాహు వారి మార్గంలో నడవాలని వారు సూచించిన ఐదు పూటల నమాజ్ ను ప్రతి ఒక్కరు ఆచరించాలని మానవ మనుగడకు అందరూ కలిసి ఉండాలని అల్లాహ మార్గములో నడుస్తూ ఇతరులకు ప్రవక్త దారి చూపాలని ప్రతి రోజు పండుగ లా మసీదును ఆచరించాలని మీ చేస్తున్న నమాజు, మంచిపని దర్మం,ఇతరులకు సహాయం కుటుంబం లో ఆరోగ్యం, మంచి మనసు,సిరి సంపదలు ఆ ప్రవక్త ఇవ్వాలని మిాలాదున్నబి కమిటీ సభ్యులు హర్షద్ పేర్కొన్నారు. బుధవారం మిలాద్ ఉన్ నబి మహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం ప్రవక్త జన్మదిన సందర్భంగా మిలాద్ ఉన్ నబీ కమిటీ సభ్యులు వారి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మసీద్ లను ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో ప్రవక్త జెండాలతో అలంకరించారు.4:30 గంటలకు అసర్ నమాజు అనంతరం జెండా జూలూస్ నిర్వహించారు. ఈ ఊరేగింపులో మక్కామదీనా ప్రతిమలు ట్రాక్టర్లు లో ఎంతో చూడ చక్కగా పూలు, విద్యుత్ దీపాలు అలంకరించారు. సోదరులు జెండా చేత పట్టుకొని జామియా మసీద్ నుండి దర్గా వైపు మరియు బిస్మిల్లా సర్కిల్ మీదుగా పాత బస్టాండ్ బుడ్డప్ప షాప్ మీదుగా పురా విధుల్లో ఊరేగింపు గా వెళ్లారు. ఈ వేడుకల్లో ముస్లిం సోదరులు నారే తక్బీర్ అల్లాహ్ అక్బర్ అంటూ నినాదాలు చేశారు. మొహమ్మ ద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మక్కా మదీనా ప్రతిమలు గ్రామ ప్రజలను అలరించాయి. ఏడు గంటలకు మాగ్రిబ్ నమాజ్ అనంతరం మసీదులో ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించి అల్లాహ్ తబురుక్ ముస్లిం సోదరులకు పంచిపెట్టారు. అనంతరం భోజన వసతి కల్పించారు.ఈ వేడుకల్లో మౌలి ఉశేన్ వాలి, మొహమ్మద్ ముత్తాలి, రాజహమ్మద్, టైలర్ బాషా లంబు కాజ పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి భ్రమరాంబ దేవి హుండీల లెక్కింపు

**శ్రీశైలం.26:** హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 5,88,89,846/–లు నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 35 రోజులలో ( 22.07.2026 నుండి 25.08.2026 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 87 గ్రాముల 200 మిల్లీగ్రాముల బంగారు, 4 కేజీల 250 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 540 - యుఎస్ఏ డాలర్లు, 1610? యు.ఏ.ఇ దిర్హమ్స్, 20 - సింగపూర్ డాలర్లు, 140 ? ఇంగ్లాండు పౌండ్స్, 21 ? మలేషియా రింగిట్స్,10 సౌదీరియాల్స్, 109–బహ్రైన్ దినార్, 100ఒమన్ బైసా,5 ఒమన్ రియాల్స్ మొదలైనవి ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపును ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు , ధర్మకర్తల మండలి సభ్యులు కె. కాంతివర్ధిని పర్యవేక్షించారు. అదేవిధంగా హుండీల లెక్కింపులో పలువిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, దేవస్థానం సిబ్బంది శివసేవకులు పాల్గొన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460